క్లుప్తంగా

దరఖాస్తు పొడిగింపు

తంగళ్లపల్లి: ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో మూడో విడత అడ్మిషన్ల తేదీని పొడిగించినట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మోటార్ మెకానిక్ వెహికల్, వెల్డర్, డీఎం సివిల్, మెకానిక్ డీజిల్, సీవోపీఏ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ ఐటీఐలో సంప్రదించాలని కోరారు.

ఫ్రెషర్స్ డే హంగామా


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఆరో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పాఠశాల సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులకు మండల పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కట్ట నరసింహారెడ్డి రూ.1,116 చొప్పున అందజేశారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గాదె స్వప్న, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

కోనరావుపేట: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మండలకేంద్రంలో బుధవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు గొట్టె రామచంద్రం, బీజేపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

23న వేలం పాట

ఇల్లంతకుంట: మండలంలోని అనంతగిరి పోచమ్మ ఆలయం వద్ద లడ్డూ, పులిహోర, కొబ్బరిముక్కలు ఏరుకునేందుకు గాను ఈనెల 23న వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ కార్యనిర్వహణాధికారి డీవీ మారుతీరావు ఒక ప్రకటనలో తెలిపారు. లడ్డూ, పులిహోర వేలంపాటలో పాల్గొనేవారు రూ.లక్ష, కొబ్బరిముక్కలు ఏరుకునేందుకు రూ.20వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

విందులో మాటామాట పెరిగి..

- రెండువర్గాలు దాడికి యత్నం
- ఓ వ్యక్తికి తీవ్రగాయాలు

చందుర్తి: ఓ విందులో మాటామాటా పెరిగి రెండు వర్గాలు దాడి చేసుకునేందుకు యత్నించగా ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్టల దేవయ్యకు మూడు రోజుల క్రితం మిషన్ భగీరథలో పర్మినెంట్ ఉద్యోగం వచ్చింది. పర్మినెంట్ ఉద్యోగం రావడం, బుధవారం దేవయ్య జన్మదినం కావడంతో గ్రామంలోని 50 మందికి పైగా పిలిచి గ్రామ శివారులోని గుట్ట ప్రాంతంలో విందు ఇచ్చాడు. స్థానిక సంస్థల ఎన్నికల విషయమై పిట్టల అజయ్ అనే యువకుడికి, గాలిపెల్లి మధు అనే యువకుల మధ్య గొడవ మొదలైనట్లు తెలిసింది. దీంతో అక్కడున్న వారు గొడవ ఆపాలని సూచించగా అక్కడి నుంచి ఇళ్లకు వెళ్లారు. ఇదే విషయమై ఇంటి వద్ద సైతం గాలిపెల్లి మధు, పిట్టల అజయ్‌కు గొడవ తారాస్థాయికి చేరింది. దీంతో రెండువర్గాలుగా విడిపోయి గొడవపై ప్రశ్నించే లోపే గాలిపెల్లి మధు, గాలిపెల్లి ఆదిరెడ్డి, రామిడి మధు పిట్టల అజయ్‌పై దాడి చేసేందుకు వెళ్లగా అడ్డగా వచ్చిన అజయ్ సోదరుడు భూమేశ్ తలకు తీవ్ర గ్రాయమైంది. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్ గ్రామానికి చేరుకుని గాయపడ్డ భూమేశ్‌ను 108లో వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గురువారం ఉదయం విచారణ చేపట్టి గొడవకు కారణమైన వారందరిపై కేసు నమోదు చేస్తామన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మొగిలి

ఇల్లంతకుంట: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. మండలంలోని జవారిపేటలో బుధవారం రాత్రి ఇల్లంతకుంట ఎస్సై 'మీ కోసం' నిర్వహించగా హాజరై మాట్లాడారు. మద్యంతాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. యువత గంజాయి, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ పేర్కొన్నారు. ఏమైనా సమస్యలుంటే ఫిర్యాదుకు 100కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పోలీస్‌సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపుపై కళా ప్రదర్శన

కోనరావుపేట: రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనాల రవాణా, త్రైమాసిక ఫీజులు, ట్యాక్స్ బకాయిల చెల్లించాలని కోరుతూ మండలకేంద్రంలో కళా ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళాబృందం ఆధ్వర్యంలో రవాణా బిల్లులు, ట్యాక్స్‌లు రవాణా శాఖకు చెల్లించాలని అవగాహన కల్పించారు. పెండింగ్‌లో ఉన్న ట్యాక్స్‌లు 50 శాతం జరిమానాతో వినియోగదారులు స్వచ్ఛందంగా చెల్లించాలలన్నారు. వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, ఝాన్సీ, లావణ్య, శ్రీలత, అనుముల శిరీష, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాటలు పాడుతూ రోడ్డు భద్రతపై ప్రజలకు వివరించారు. టీంలీడర్, ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ల పర్శరాములు, వంతడుపుల గణేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


చందుర్తి: అవగాహన కల్పిస్తున్న కళాకారులు

చందుర్తి: మండలకేంద్రంలో రవాణాశాఖ ఆధ్వర్యంలో వాహనాల టాక్స్‌లు, బకాయిల వసూలు, టాక్స్‌ల చెల్లింపులతో జరిగే ప్రయోజనాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరు రాజు కళాబృందం ప్రదర్శన నిర్వహించారు. వాహానాదారులు పెండింగ్‌లో ఉన్న టాక్స్‌లను 50శాతం పెనాల్టీతో చెల్లించాలన్నారు. కళాకారులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, నాయకులు గొట్టే ప్రభాకర్, మ్యాకల గణేశ్, దారం చంద్రం,దారం చంద్రం, మోకనపల్లి జల్లేందర్, పులి సత్తయ్య, ఇందూరి శేఖర్, మ్యాదరి లక్ష్మీరాజం, లింగంపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దు


అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై రమేశ్

సిరిసిల్లటౌన్: సెల్‌ఫోన్ మాట్లాడుతూ..బస్సులు నడుపవద్దని సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్సై రమేశ్ సూచించారు. బుధవారం సిరిసిల్ల టీజీఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు ప్రమాద నివారణపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. టీ జంక్షన్లు, కార్నర్ రోడ్స్, స్పీడ్ బ్రేకర్లున్న చోట జాగ్రత్తలు పాటించాలన్నారు. డ్రైవింగ్‌లో మెలకువలు, సూచనలు చేశారు. మద్యంతాగి డ్రైవింగ్ చేయొద్దన్నారు. డిపో మేనేజర్ ప్రకాశ్‌రావు, రామకృష్ణ, రాంరెడ్డినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బుధవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేశ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బాలరాజు, శోభారాణి, రేణుక, జ్యోతి, సరిత, ప్రభాకర్, శివకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో నాయకుల ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ముస్తాబాద్: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను నిరసిస్తూ మండలంలోని గూడెంలో పలు పార్టీల నాయకులు బధవారం ర్యాలీ నిర్వహించారు. మాజీ వైస్ ఎంపీపీ చిట్నేని శ్రీనివాస్‌రావు, బీవీ రమణ, జిల్లెల్ల మల్లేశ్, డాక్టర్ రాములు, అంజన్‌రావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా'


సిరిసిల్ల అర్బన్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

తంగళ్లపల్లి: మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తివర్ణ పతకాలతో మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొకికోట కాశీచరణ్, మండల ఉపాధ్యక్షుడు ఇటికల రాజు, మహేందర్, మ్యాకల సురేశ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సిలివేరి ప్రశాంత్, బీజేవైఎం అధ్యక్షుడు కోసిని వినయ్, మండల మహిళా అధ్యక్షురాలు కోడం భవిత, సోషల్ మీడియా అరుణ్, నాగుల శ్రీనివాస్, జంగం కిషన్ రెడ్డి, ఆశీర్వాద్, రంజిత్, జీవన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, మాజీ సర్పంచ్ స్వతనారాయణ రెడ్డి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సిరిసిల్ల అర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కౌన్సిలర్ బొల్గం నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళాసంఘం సభ్యులు, పాల్గొన్నారు.

జనావాసాల్లోకి నెమలి

సిరిసిల్ల క్రైమ్: జనా వాసాల్లోకి నెమలి వచ్చి చేరగా ఓ వ్యక్తి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. పట్టణంలోని విద్యానగర్‌లో బుధవారం ఇస్మత్‌కు నెమలి కనిపించడంతో తన తండ్రికి తెలిపాడు. కాగా ఇంటి యజమాని ఫారెస్ట్ అధికారి కల్పనా దేవికి సమాచారం అందించగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వచ్చి నెమలిని పట్టుకున్నారు. కార్యాలయానికి తీసుకెళ్లే క్రమంలో ఒక్కసారిగా నెమలి తప్పించుకుంది. మళ్లీ ఫారెస్ట్ పరుగులు తీసి పట్టుకున్నారు.

విగ్రహం ఊరేగింపు

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం కాటమయ్య ప్రతిష్ఠ ఉత్సవ విగ్రహం ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో కందికట్కూర్ గ్రామ గౌడ సంఘ సభ్యులు, గ్రామస్తులు పురోహితులు పాల్గొన్నారు.

కల్యాణకట్టలో దుర్వాసన



వేములవాడ: వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల్లో చాలామంది ధర్మగుండంలో స్నానాలు చేసి కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకుంటారు. శ్రావణమాసం సందర్భంగా నిత్యం వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. రోజురోజుకూ తలనీలాలను పోగుచేసే వారి నిర్లక్ష్యంతో కల్యాణకట్టలో తలనీలాల నిల్వలు పేరుకుపోయి దుర్వాసన వస్తోందని భక్తులు, నాయీబ్రాహ్మణులు, సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఈవో వినోద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత శాఖ ఇన్‌చార్జిలకు ఆదేశాలు జారీచేస్తామన్నారు.

రుణాలు తీసుకోవాలి

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ప్యాక్స్ సొసైటీ పరిధిలోని రుణమాఫీ పొందిన రైతులు, కొత్తవారు తిరిగి రుణాలు తీసుకోవాలని ప్యాక్స్ చైర్మన్ రోడ్ల తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ పరిధిలో రూ.లక్ష రుణమాఫీలో 599 మంది సభ్యులకు రూ.3,31,66,498 రుణమాఫీ జరిగిందని, లక్షన్నరలోపు 313 సభ్యులకు 2,93,96,958 రుణమాఫీ అయినట్లు చెప్పారు. ఇప్పటివరకు సొసైటీలో 555 మంది సభ్యులకు కొత్త రుణాలు ఇవ్వనున్నట్లు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.



కోనరావుపేట: మండలంలోని మల్కపేట గ్రామంలో ప్రధాన రహదారిపై గుంతలు ఉండడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. గుంతల్లో నీరు ఆగడంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో సమస్యను పరిష్కరించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి.
- పయ్యావుల రాములు, మల్కపేట

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శాంతయ్య డీఈ, రోడ్లు భవనాల శాఖ, ఫోన్‌నెం. 9440818424

వాట్సప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.
మా ఫోన్ నంబర్: 9705346626

బీజేపీది ప్రజా వ్యతిరేక పాలన



సిరిసిల్లటౌన్: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో 'జన జాగరణ' కార్యక్రమం చేపట్టగా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య ఫలాలను పేదలు, కార్మికులకు కాకుండా కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కారు కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 14 రాత్రంతా మేల్కొందాం..బీజేపీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీద్దాం..ప్రశ్నిద్దాం..కార్మిక పోరాటా లను నిర్మిద్దాం అనే నినాదాలతో నిరసనలు తెలిపారు. నాయకులు మూశం రమేశ్, అన్నల్‌దాస్ గణేశ్, ఒగ్గు గణేశ్, సూరం పద్మ, దేవదాసు, కిషన్, రవి, చంద్రకాంత్, రాజశేఖర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును పరిశీలించిన అధికారులు


రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి స్పందన

కోనరావుపేట: మండలంలోని నాగారం రహదారిని పంచాయతీ రాజ్ అధికారులు పరిశీలించారు. గుంతలరోడ్లపై ప్రయాణమెలా? అనే శీర్షికన ఈనెల 12న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పంచాయతీరాజ్ ఏఈ అంజయ్య నాగారం-పల్లిమక్త, మర్తనపేట రోడ్డును పరిశీలించారు. రవాణాకు ఇబ్బందులు కలుగుతుండటంతో తాత్కాలికంగా మరమ్మతుకోసం గుంతల్లో మట్టిపోయించారు. ఏఈ అంజయ్య మాట్లాడుతూ రహదారికి ఇదివరకు నిధులు మంజూరయ్యాయని, బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్ పనిచేయడంలేదని తెలిపారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	1	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	19	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	10	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	16	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	07	448
పార్వతీపురం స్పెషల్	06	672
పార్వతీపురం సాధారణ	09	336

- వేములవాడ

సంతానం కలగడం లేదని యువకుడి ఆత్మహత్య


దేవరాజు (ఫైల్)

ముస్తాబాద్ : సంతానం కలగడం లేదని మనస్తాపం చెందిన ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై గణేశ్ తెలిపిన వివరాలు. ముస్తాబాద్ మండలం నామాపూర్‌కు చెందిన పెసరి దేవరాజు(28)కు భరత్‌నగర్‌కు చెందిన యువతితో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి సంతానం కలగకపోవడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. తీవ్ర మనస్తాపం చెందిన దేవరాజు బుధవారం ఇంట్లో ఉరివేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. మృతుని తండ్రి సాయిలు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

సంక్షిప్త వార్తలు

● బైకును ఢీకొన్న కారు
సిరిసిల్ల క్రైమ్: కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల వివరాలు ప్రకారం.. వేములవాడ రూరల్ మండలం శాత్రాజులపల్లి చెందిన కృష్ణ (35) పనినిమిత్తం బైక్‌పై రగుడుకు వెళ్లి వేములవాడకు తిరిగి వస్తున్నాడు. రగుడు నుంచి బైపాస్ రోడ్డు ఎక్కే క్రమంలో వెంకటాపూర్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కృష్ణకు తీవ్రగాయాలై పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించారు. కృష్ణ వేములవాడలోని ఓ దుస్తుల దుకాణంలో పనిచేస్తున్నట్లు సమాచారం. కారులో ఉన్న నలుగురికి స్వల్పగాయాలుకాగా సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

● అనంతగిరికి కొనసాగుతున్న నీటి విడుదల
బోయినపల్లి: శ్రీ రాజరాజేశ్వర(మిడ్‌మానేరు) ప్రాజెక్టు నుంచి అనంతగిరి ప్రాజెక్టులోకి నీటి విడుదల కొనసాగుతోంది. ప్యాకేజీ-10కు 6,400 క్యూసెక్కులు, కుడి కాల్వకు 100 క్యూసెక్కులు తరలుతోంది. ఎల్లంపల్లి నుంచి వరదకాల్వ మీదుగా మిడ్‌మానేరు ప్రాజెక్టులోకి 3,150 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో వస్తోంది. మిడ్‌మానేరు ప్రాజెక్టులో 16.02 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది.

● రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు
వేములవాడఅర్బన్: రోడ్డు ప్రమాదంలో బాలుడు గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వేములవాడ మండలం అనుపురం గ్రామానికి చెందిన తరుణ్ (14) కరీంనగర్ - సిరిసిల్ల ప్రధాన రహదారిపై సైకిల్‌పై వెళ్తుండగా కారు ఢీకొంది. దీంతో బాలుడికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం వేములవాడలోని ఆస్పత్రికి తరలించారు.

● 16న సీపీఐ కౌన్సిల్ సమావేశం
ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరు గ్రామంలో ఈనెల 16న సీపీఐ పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా సీపీఐ కార్యదర్శి గుంటి వేణు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా సీపీఐ కేంద్ర కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలవేని శంకర్ పాల్గొంటారన్నారు. సమావేశానికి పెద్దసంఖ్యలో కమ్యూనిస్టు కార్యకర్తలు పాల్గొలన్నారు.

● విద్యార్థులకు వర్క్‌షాప్
ఎల్లారెడ్డిపేట: బడిపిల్లల సృజనాత్మక రచన వర్క్‌షాప్‌లో భాగంగా ఎల్లారెడ్డిపేట హైస్కూల్ విద్యార్థులకు బుధవారం తెలుగు ఉపాధ్యాయులు, వర్క్‌షాప్ కన్వీనర్లు అజ్మీర బిక్కునాయక్, అంజన్‌రెడ్డి, రమేశ్ పలు అంశాల్లో మెలకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో 25 మంది విద్యార్థులు వారి అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలకు ఉత్తరాలు రాశారు. ఉత్తరాలు రాసిన 25 మంది విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందించనున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం మనోహరాచారి, ఉపాధ్యాయులు హనుమాండ్లు, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన కటుకం సుదర్శన్‌కు రూ. 28,500, తాళ్లపెల్లి వెంకటేశ్ రూ. 10,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామశాఖ అధ్యక్షుడు లంబ రాజు, జిల్లా కార్యదర్శి తాళ్లపెల్లి ప్రభాకర్ అందజేశారు. ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, చిరంజీవి, వంగపెల్లి శోభన్‌బాబు, మల్లేశం పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్‌లో పలు బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సిరిసిల్ల మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, మండల ఉపాధ్యక్షుడు సారగొండ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం పదిర, హరిదాస్‌నగర్, వెంకటాపూర్, అల్మాస్‌పూర్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల శాఖ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, లింగం, చెన్నిబాబు, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

● ఆర్థికసాయం అందజేత
ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగారంకు చెందిన యువసేన యూత్ సభ్యుడు ముత్యాల చంద్రం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి యువసేన యూత్ సభ్యులు బుధవారం రూ. 10 వేల ఆర్థికసాయంగా అందజేశారు. దాతలు సాయం అందించాలని కోరారు. సభ్యులు గనగోని నాగరాజు, గనగోని శ్రీనివాస్, అవదూత దేవేందర్, తదితరులున్నారు.